క్లుప్తంగా

బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

మునగాల : కేజీబీవీ పాఠశాలల్లో పనిచేసే బోధనేతర సిబ్బందిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక బోధనేతర సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి కనీస వేతనాలతో పాటు ఉద్యోగ భద్రత లేదని, పనిగంటల భారం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కామళ్ల సుందరయ్య, బి.రజిత, ఎస్.ధనలక్ష్మి, ఎం.సరోజన, ఎల్.సుజాత, జి.నాగమ్మ, కె.నాగమణి, ఎం.మౌనిక, వి.నాగమణి, ఎస్.మాధవి పాల్గొన్నారు.

హామీలు మరిచిన కేసీఆర్

హుజూర్‌నగర్ : రైతులకు రుణాలు మాఫీ చేస్తానని నాలుగున్నర ఏళ్ల క్రితం సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మరిచారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి కౌలు దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ సుధారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి 2018లో సీఎం కేసీఆర్ ఇచ్చిన రూ.లక్ష లోపు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఆర్ మురళీకృష్ణ, పి వెంకటరెడ్డి, పి.హుస్సేన్, ఆర్.వెంకన్న, పి.సత్యనారాయణరెడ్డి, ఎస్.వెంకన్న, జి.శ్రీను, డి.సాయి, వెంకట్, శ్రీనివాసరావు, గురవయ్య, చందు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

‘డెక్కన్’ పరిశ్రమ వ్యవస్థాపకుడు బంగార్రాజు మృతి


బంగార్రాజు (ఫైల్)

పాలకవీడు : మండలంలోని మహంకాళిగూడెం గ్రామ పరిధిలోని భవానీపురంలో గల డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వ్యవస్థాపకుడు మంతెన బంగార్రాజు (82) అనారోగ్యంతో సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆకస్మికంగా మృతి చెందారు. ఈమేరకు పరిశ్రమ సీజీఎం నాగమల్లేశ్వరరావు వివరాలు వెల్లడించారు. బంగార్రాజు 1979లో ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేసి సిమెంట్ రంగంలో నలభై సంవత్సరాలకు పైగా ప్రజాదరణ పొందారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా భీమవరంనకు చెందిన బంగార్రాజు వ్యవసాయ కుటుంబంలో జన్మించి మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఆనర్స్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి పరిశ్రమ రంగంలో అడుగులు వేశారన్నారు. పరిశ్రమ ద్వారా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. కాగా బంగార్రాజు మృతితో పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు, మండలంలోని ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ముమ్మరంగా జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ పనులు


జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీ ఆధునీకరణలో భాగంగా పట్టణ పరిధిలోని జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. కాగా నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.15 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే రామాపురం 40 ఫీట్ల రోడ్డు, పాత నేరేడుచర్లలో 40 ఫీట్ల రోడ్డును వెడల్పు చేసి డ్రైయినేజీలు నిర్మించారు. జాన్‌పహాడ్ రోడ్డులో 33 ఫీట్ల మేరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. జేసీబీలతో దుకాణాల ఎదుట ఉన్న వాటిని తొలగిస్తుండగా గృహాలు, దుకాణ యాజమానులు స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభం అయినందున లక్షలాది రూపాయలు పెట్టి పుస్తకాలను కొనుగోలు చేశామని, ఒక్క 10 రోజుల పాటు సమయం ఇస్తే పాఠశాలల బుక్స్‌లను అమ్ముకునేవాళ్లమని షాపుల యాజమానులు అంటున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

చిలుకూరు : మండలంలోని గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను సోమవారం తహసీల్దార్ రాజేశ్వరి, ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్‌లు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో వసతుల గురించి ఆరా తీశారు. కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లుగా తెలిపారు. మండలంలో మొత్తం 33 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు మంజుల, సీతయ్య, ప్రజాప్రతినిధులు, వీఆర్ఏలు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

పాలకవీడు : పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి అర్హులైన రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. మీసేవ, సీఎస్‌సీ కేంద్రాల్లో ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు. ఈ నెల 30 లోగా ఆన్‌లైన్ చేసుకున్న రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులన్నారు.

మానవ మనుగడకు చెట్లే ఆధారం


అనంతగిరి : హరితోత్సవానికి ఎడ్లబండిపై వెళ్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్


హుజూర్‌నగర్: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు

కోదాడరూరల్ : మానవ మనుగడకు చెట్లే ఆధారమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం పట్టణ పరిధిలోని కొమరబండలో నిర్వహించిన హరితోత్సవంలో ఆయన పాల్గొని మొక్క నాటి మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అడవుల శాతాన్ని పెంచేందుకు సీఎం కేసీఆర్ హరితహార కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలన్నా, వర్షాలు సమృద్ధిగా కురవాలన్నా అడవులు ఎంతో అవసమన్నారు. నాటిన మొక్కలను మహా వృక్షాలుగా మార్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీపతిరాజ్, సైదయ్య, మధుసూదన్, పద్మజ, చంద్రశేఖర్, మదార్, మధు పాల్గొన్నారు.

హరితహారంతో ఆకుపచ్చని తెలంగాణ ఆవిష్కృతం : ఎమ్మెల్యే బొల్లం

అనంతగిరి : హరితహారం కార్యక్రమంతో ఆకుపచ్చని తెలంగాణ ఆవిష్కృతమైందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ఖానాపురంలో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవానికి ఆయన ముఖ్య అతిథి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం హరితహారం చెట్లతో పురివిప్పిన నెమలిని తలపిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కిషోర్‌కుమార్, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మీపతిరావు, ఎంపీడీఓ పరిమి విజయ, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎంపీటీసీలు రమేష్, కొత్త జానకినారాయణరెడ్డి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, లీలావతి, జానమ్మవెంకటప్పయ్య, నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణంపై ముందుచూపున్న నాయకుడు సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : పర్యావరణంపై ముందుచూపున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన హరితోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత పట్ల సీఎం కేసీఆర్‌కు పూర్తి అవగాహన ఉందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో హరితహారాన్ని కొనసాగిస్తూ కోట్లాది మొక్కలు నాటి పచ్చదనాన్ని 4 శాతం నుంచి 7 శాతానికి పెంచామని చెప్పారు. వర్షాలు కురవడానికి, రేడియేషన్ తగ్గించుకోవడానికి, భూసారాన్ని పెంపొందించుకోవడానికి తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల నుంచి ప్రతి రెండు పంటలకు సాగునీరు ఇస్తున్నామని చెప్పారు. డీపీఓ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శాంతకుమారి, ఎఫ్ఆర్ఓ గౌతమ్, ఎస్ఓ గోవర్ధన్, బీట్ ఆఫీసర్ ప్రదీప్‌రెడ్డి, హెచ్ఎం అబ్దుల్ లతీఫ్, కౌన్సిలర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యం

గరిడేపల్లి : మొక్కలు పెంపకంతో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకోవచ్చని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం గరిడేపల్లి మండలంలోని గానుగుబండ గ్రామంలో ఆయన మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పంటలకు 18 సార్లు వరుసగా నీళ్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. గానుగుబండలో వైకుంఠధామం అభివృద్ధికి రూ.5 లక్షలను ఎమ్మెల్యే నిధులు కేటాయించారు. తదనంతరం పరెడ్డిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ కన్నంతరెడ్డి వనజ, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీఓ మౌలానా, ఏపీఓ సురేష్, సర్పంచ్‌లు వీరబాబు, వీరంరెడ్డి లక్ష్మీశంభిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ శంభిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, ప్రధానోపాధ్యాయులు సైదా, ఉపాధ్యాయురాలు రజిత, కార్యదర్శులు రామ్మూర్తి, నవీన్, సతీష్‌రెడ్డి, గోపాలకృష్ణ, పాల్గొన్నారు.

ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యం

కోదాడరూరల్ : ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండల పరిధిలోని గుడిబండ, కూచిపూడిలో నిర్వహించిన హరితోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ విజయశ్రీ, సర్పంచ్ శెట్టి సురేష్, అబ్దుల్‌నబీ, గీత, సలీం, నాగయ్య, కార్యదర్శులు జీవిత, ఫాతిమా ఉన్నారు.

మునగాల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మునగాల మండలంలో హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో ఎంపీపీ ఎలక బిందు.. స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. డీఎల్‌పీఓ శ్రీరాములు, ఎంపీడీఓ ఎస్.భూపాల్‌రెడ్డి, తహసీల్దార్ జవహర్‌లాల్, ఏపీఓ శైలజ, ఏపీఎం నగేష్, ఎస్ఐ పి.లోకేష్, పశువైద్యాధికారి భాస్కర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిఈశ్వరి, కార్యదర్శి శ్వేత, టీపీ శేఖర్, ఎఫ్ఏ రాధాకృష్ణవేణి, మేట్లు పాల్గొన్నారు.

నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించాలి

చిలుకూరు : నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని రామాపురం గ్రామంలో హరిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కాగా హరిత దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ పాండుయాదవ్, ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్, ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు, సర్పంచ్ మీసాల గంగా లింగయ్య, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.


మునగాలలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ బిందు, అధికారులు, ప్రజాప్రతినిధులు


నేరేడుచర్లలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

హరితహారం మొక్కలను సంరక్షించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : హరితహారం మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని వేపలసింగారంలో ఆర్సీఎం పాఠశాలలో గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ శైలజ, కార్యదర్శి పెండెం నాగమణి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తుల నివారణకు మొక్కలు నాటాలి

నడిగూడెం : ప్రకృతి విపత్తులను అరికట్టాలంటే ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని జెడ్పీటీసీ బాణాల కవిత కోరారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండల పరిధిలోని బృందావనపురంలో నిర్వహించిన హరితోత్సవంలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఏపీఎం రామలక్ష్మి, స్థానిక సర్పంచ్ నాగలక్ష్మి, ఉపసర్పంచ్ నసీమా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల వ్యాప్తంగా సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన మొక్కలు నాటారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ సీతారాంరెడ్డి, ఎంపీటీసీ స్వప్నవెంకట్‌రెడ్డి, కార్యదర్శి రేణుక, ఉప సర్పంచ్ సైదాబిరాజమహ్మద్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఏపీఓ శైలజ, సందీప్‌రెడ్డి, రాంబాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మొక్కలు నాటారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ హెచ్ఎం ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.


పాలకవీడు : మొక్కలు నాటుతున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అంజిరెడ్డి

పాలకవీడు : మండల వ్యాప్తంగా హరితోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు మొక్కలు నాటారు. గుడుగుంట్లపాలెంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి తహసీల్దార్ శ్రీదేవితో కలిసి మొక్కలు నాటారు. డెక్కన్ సిమెంట్ పరిశ్రమ భూముల్లో ఉద్యోగులు, కార్మికులు ఐదు వందల మొక్కలు నాటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

నేరేడుచర్ల : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కౌన్సిలర్లు షహనాజ్, బాషా, తాళ్లూరి సాయిరాం, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

మఠంపల్లి : మండల వ్యాప్తంగా సోమవారం హరితోత్సవం నిర్వహించారు. మఠంపల్లి, చౌటపల్లి, యాతవాకిల్ల, పెదవీడు, బక్కమంతులగూడెం, రఘునాథపాలెం, అల్లీపురం, వరదాపురం, చెన్నాయిపాలెం, తదితర గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి, మొక్కలు నాటారు. ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనరసింహరాజు, బానోతు నాగునాయక్, పఠాన్‌జాన్‌బీ, అఖిలబాబు, సయ్యద్ బీబీకుతుబ్, వెంకయ్య, కృష్ణవేణినరేష్, విజయకుమారివెంకటరెడ్డి, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమాదేవి, కార్యదర్శులు ఉన్నారు.


మఠంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ, సర్పంచ్, తదితరులు


గరిడేపల్లిలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


చిలుకూరు : రామాపురంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీడీఓ


కోదాడరూరల్ : గుడిబండలో మొక్క నాటుతున్న ఎంపీపీ చింత కవిత

మునగాలలో దివ్యాంగుల ధర్నా


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వికలాంగులు

మునగాల : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జవహర్‌లాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరేల్లి బాబు మాట్లాడారు. ప్రభుత్వం రూ.4,016ల పింఛన్‌ను రూ.6,016లకు పెంచాలని, వికలాంగులకు వికలాంగుల బంధు అమలు చేయాలని, వికలాంగుల సంక్షేమ శాఖను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ది భిక్షపతిగౌడ్, జిల్లా కార్యదర్శి సొంపంగు శ్రీకాంత్, జిల్లా నాయకులు లొడంగి నర్సయ్యయాదవ్, సొంపంగు సాయమ్మ, మండల నాయకులు రేబల్లె హుస్సేన్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు వర్మ, సైదులు, కళమ్మ, సావిత్రమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


కామంచికుంటతండాలో శ్మశానవాటికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి : గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమేగాక కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తూ వాటి అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కామంచికుంటతండాలో శ్మశానవాటిక, పల్లె ప్రకృతి వనం, బస్ షెల్టర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆ గ్రామ సర్పంచ్ దారావత్ సునీతా భర్త లాలూనాయక్ విద్యావంతుడు, తెలివైనవాడని రాజకీయాలకు కొత్తవాడైనా తనను సంప్రదిస్తూ ఏకంగా రూ.2 కోట్లకు పైగా నిధులు సాధించి తండాలో సీసీ రోడ్లు, డ్రైయినేజీలు, డంపింగ్ యార్డు, పీడీపీ, సెగ్రిగేషన్ షెడ్డు, నీళ్ల ట్యాంకులు, తదితర పనులతో అనూహ్యమైన అభివృద్ధిని సాధించాడన్నారు. అనంతరం సర్పంచ్ సునీతాలాలూనాయక్ దంపతులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీ కొండానాయక్, జెడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమాదేవి, నాయకులు పిచ్చయ్య, నవీన్ నాయక్, గోవింద్‌నాయక్, శ్రీనునాయక్ ఉన్నారు.

గీత కార్మికులకూ రూ.లక్ష ఆర్థికసాయం ఇవ్వాలి

చిలుకూరు : బీసీలలోని చేతివృత్తులకు లక్ష రూపాయల ఆర్థికసాయం ఇస్తామన్న ప్రభుత్వం, చేతి వృత్తులలో ప్రధానులైన గీత కార్మికులకూ ఆర్థికసాయం మంజూరు చేయాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య డిమాండ్ చేశారు. సోమవారం చిలుకూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది గౌడ కులస్తులు ఉన్నారని తెలిపారు. గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమలు చేసి, పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేరుకే గౌడ కార్పొరేషన్ ఉందని కానీ నిధులు మాత్రం లేవని అన్నారు. నీరా కేంద్రాలను హైదరాబాద్‌తో పాటు పట్టణాల్లో, నియోజకవర్గాలలో, ప్రధాన మండలాల్లో ఏర్పాటు చేయాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మోతె : ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నామవరం గ్రామంలో మన– ఊరు మన బడి పథకంలో భాగంగా పాఠశాల నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందన్నారు. మండలంలో నామవరం ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.33 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.6 లక్షలు, తుమ్మగూడెం ఉన్నత పాఠశాలకు రూ.38 లక్షలు, నర్సింహాపురం ప్రభుత్వ పాఠశాలకు రూ.35 లక్షలు, రావికుంటతండా పాఠశాలకు రూ.6 లక్షలు, కూడలిలో పాఠశాలకు రూ.6 లక్షలు మొత్తం ఒక కోటి 95 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలల అదనపు గదులు, మౌలిక సదుపాయాల కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ తండు యాదమ్మమల్సూర్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు


హుజూర్‌నగర్ : బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మఠంపల్లి :చౌటపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో గల ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండేటి రామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, మోదె లింగయ్యయాదవ్, కొండేటి సైదిరెడ్డి, వెంకటప్పయ్య, నర్సింహారెడ్డి, గోవింద్, నరసింహారావు, దాసు, బాలకోటి, అనిల్, ఏలూరి సీతారావిరెడ్డి, కంచాల వీరారెడ్డి, కటికాల నరసింహారావు, పుట్టపాకుల ముత్యాలు తదితరులున్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

హుజూర్‌నగర్ : రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగిస్తుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాముల శివారెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్‌కుమార్ అన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ అధ్యక్షతన స్థానిక ఏరియా ఆసుపత్రిలో బాలింతలకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, బి.గిరిబాబు, జె.మల్లయ్య, ఎం.సత్యనారాయణ, పి.రామ్మూర్తి, ఎ.సుదర్శన్, కె.మట్టయ్య, సీహెచ్.రాము, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కార్తికేయ ఆసుపత్రి, వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల రామకృష్ణారెడ్డి, ముస్తాఫా, ఇంజమూరి శ్రీకాంత్, ఎస్‌కె జానీ, వి.లింగయ్య, గురువయ్య, సతీష్, రోషన్, శంకర్ తదితరులున్నారు.

కోదాడ : కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వంగవేటి రామారావు, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, డాక్టర్ వాహీద్, బాగ్దాద్, బాల్‌రెడ్డి, పాలూరి సత్యనారాయణ, కాంపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

కోదాడరూరల్ : రైతు సమస్యలను పరిష్కరించాలని సోమవారం కోదాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.లక్ష రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధరణిలో నెలకొన్న సాంకేతిక సమస్యలను సవరించి రైతులకు అందుబాటులో ఉండేవిధంగా రూపొందించాలన్నారు. ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసశర్మకు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు దొడ్డా నర్సయ్య, నిడికొండ శ్రీను, శ్రీను, నాగుల్‌మీరా, ఏసుపాదం, ప్రసాద్, పుల్లయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే స్వగ్రామంలో సమస్యలు పరిష్కరించాలి


ఎంపీడీఓ యర్రయ్యకు వినతిపత్రం ఇస్తున్న కరివిరాల గ్రామస్తులు

నడిగూడెం : కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ స్వగ్రామమైన కరివిరాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం ఆ గ్రామానికి చెందిన పలువురు ఎంపీడీఓ యం.యర్రయ్యకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో తాగునీటి సరఫరా లేదని, వీధి దీపాలు వెలగడం లేదని, పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, మురుగు నీటి కాల్వలు పూడిక తీయడం లేదని, రహదారులకు ఇరువైపులా కంపచెట్లు తొలగించడం లేదని తదితర సమస్యలను ఎంపీడీఓకు వివరించారు. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని వినతిపత్రంలో పేర్కొన్నారు. నరేందర్‌రెడ్డి, సతీష్, సంతోష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శీధర్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

వైభవంగా నారసింహుడి నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాలతో విశేషంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామునే శ్రీస్వామివారికి కృష్ణానది నుంచి మంగళవాయిద్యాలతో బిందెతీర్థం తెచ్చి పంచామృతాలతో పంచసూక్త విధానంగా మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి, శ్రీస్వామీ అమ్మవార్లకు అష్టోత్తర సహస్రకుంకుమార్చనలు చేపట్టారు. అదేవిధంగా ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో నిత్యకల్యాణాన్ని ఎదుర్కోళ్ల మహోత్సవంతో ప్రారంభించి పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా క్షేత్రంలోని శివాలయంలో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక చైర్మన్ చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

22న సర్వసభ్య సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ తీర్మానాలపై ఈనెల 22వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రత్యేక మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శాంతకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుకు గడువు పెంచాలి

మఠంపల్లి : బీసీల్లోని కులాలకు ప్రభుత్వం అందించే ఆర్థికసాయం దరఖాస్తుకు గడువును మరికొద్ది రోజులు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ సోమవారం కోరారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు సర్వర్ బిజీ పేరుతో జరుగుతున్న కాలయాపనను నివారించాలని కోరారు.

అప్పయ్య మృతి బాధాకరం

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వర్‌రావు తండ్రి మండవ అప్పయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సోమవారం అప్పయ్య మృతదేహానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అప్పయ్య మృతి బాధాకరమన్నారు. మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కీత జ్యోతిరామారావు, శ్రీహరి, ఆనంద్ బాబు, నర్సయ్య, పుల్లారెడ్డి, అంజయ్య, వెంకటేశ్వర్లు, పరశురాములు తదితరులు ఉన్నారు.

కుటుంబ సంక్షేమ నిధి పథకంలో చేరాలి

నడిగూడెం : ప్రతి ఉపాధ్యాయుడు కుటుంబ సంక్షేమ నిధి పథకంలో చేరాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు జి.మోతీలాల్ నాయక్, ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

బీఎస్పీ మండల మహిళా కన్వీనర్‌గా అచ్చమ్మ

మేళ్లచెరువు : బీఎస్పీ మండల మహిళా కన్వీనర్‌గా మండలంలోని వెల్లటూరుకు చెందిన ఎడవల్లి అచ్చమ్మ నియమితులయ్యారు. ఈమేరకు ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దేశగాని సాంబశివగౌడ్ అచ్చమ్మకు సోమవారం వెల్లటూరులో నిర్వహించిన సమావేశంలో నియామకపత్రం అందజేశారు. జిల్లా కోకన్వీనర్ వెంపటి నాగమణి, నియోజకవర్గ అధ్యక్షుడు రవి, రమణ పాల్గొన్నారు.